

స్వర్ణలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వాసుబాబు



పర్చూరు: లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లు అందజేస్తున్న తహసీల్దార్

### కౌన్సెలింగ్‌కు వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా..



ఇక్కడున్న స్టూడెంట్ పేరు కరణం అన్వేష్. కొద్ది రోజుల్లో ఈ సెట్ కౌన్సెలింగ్ ఉంది. కౌన్సిలింగ్‌కు క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్‌లు అత్యంత అవసరం. వీటి కోసం ఎలా చేయలని ఆలోచిస్తున్న సమయంలో వలంటీర్‌లు ఇంటికి వచ్చి సర్టిఫికెట్ల సమాచారం ఇచ్చారు. దానికి సంబంధించిన ఆధారాలను తీసుకొని వెళ్లిన నాకు శుక్రవారం గ్రామ సభలో సర్టిఫికెట్లు ప్రింట్ చేసి మరీ ఇచ్చారు. జగన్ సార్‌కు థాంక్స్.

### అవసరాలు తీరుస్తున్నారు..



ఇతని పేరు దాసరి సాల్మన్ పంగులూరు గ్రామం. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌కు అప్లై చేసిన రోజే నాకు సర్టిఫికెట్ అందిందని ఆనందం వ్యక్తం చేశాడు. జగనన్న ప్రవేశ పెట్టే ఏథకం అయిన, ఏ కార్యక్రమం అయిన మా లాంటి పేదలకు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపాడు. మా అవసరాలు గుర్తించి మా అవసరం తీరుస్తున్నాడు మా జగనన్న.. అని ఆనందం వ్యక్తం చేశాడు.

### ఇలాంటి పాలన చూడలేదు..



ఈమె పేరు కే శివపార్వతి. తన పిల్లలకు అమ్మఒడి పథకానికి అవసరమైన కుల, ఆదాయ, ప్రాంత, పుట్టిన తేదీలకు సంబంధించిన సర్టిఫికెట్లు అవసరమయ్యాయి. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామంలోని వలంటీరు ఇంటికి వచ్చి వివరాలు నమోదు చేసుకున్నాడు. వెంటనే రెండు రోజుల్లోనే సర్టిఫికెట్ మంజూరు చేశారు. గతంలో మాకు ఇంతటి సేవ ఎప్పుడూ అందలేదని.. ఆమె ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది.

# ఏపీలో పాలన దేశానికే ఆదర్శం



ద్రోణాదులలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఆర్డీవో రవీందర్

- విజయవంతంగా జగనన్న సురక్ష
- సర్టిఫికెట్లు పంపిణీ చేసిన శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య
- సభల్లో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటేష్



జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్ అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్, చైర్మన్ శ్రీనివాసరావు

చీరాల: రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న పాలన దేశానికే ఆదర్శమని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని హయ్యర్‌పేట, థామస్‌పేట రూరల్ మండలంలో గాంధీనగర్, కొత్తపాలెం పంచాయతీల్లో జరిగిన జగనన్న సురక్ష గ్రామసభలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జన్మభూమి కమిటీల సిఫార్సు ఉంటేనే అధికారులు సర్టిఫికెట్లు ఇచ్చే దౌర్భాగ్య పరిస్థితులు ఉండేవన్నారు. కానీ జగనన్న పాలనలో ఇళ్లవద్దకే అన్ని రకాల సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. మండలంలో కొద్దిరోజుల్లోనే 12 వేల మందికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలు అందించడం అభినందనీయమన్నారు. నియోజకవర్గంలో ఉన్న ప్రతిపేదవాడికి నివాస గృహం కల్పించేందుకు పలు మార్లు సీఎం జగన్ మోహన్‌రెడ్డిని కలసి విన్నవించామన్నారు. ఆయన వెంటనే స్పందించి 30 ఏకరాలు భూమిని నియోజకవర్గానికి కేటాయిస్తూ కలెక్టర్ అదేశాలు జారీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సరోజిని, ప్రతేకాధికారి చంద్రశేఖరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రారెడ్డి, డిఈ యేసయ్య, వైస్‌చైర్మన్ బొనిగల జైసన్, కౌన్సిలర్లు, చుక్కా నాగలక్ష్మీ, గోలి స్వాతి, కీర్తి వెంకట్రావ్, షేక్ కబీర్, మల్లెల లలితా రాజశేఖర్, వాసిమల్ల శ్రీను, చిన్ని లీలాధరరావు, వలివేటి సంతోష్, ఉటుకూరు కృష్ణమోహన్, అద్దంకిరెడ్డి, అంకాళరెడ్డి, గుంటూరు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**జగనన్న సురక్షతతో సత్వరమే సమస్యల పరిష్కారం**

జే.పంగులూరు/అద్దంకి రూరల్: జగనన్న సురక్షతతో సత్వరమే సమస్యలు పరిష్కారం అవుతాయని ఏపీ శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండల పరిధిలోని పంగులూరు-2, చందలూరు సచివాలయాల జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి ప్రథకాలు అందించి, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ముఖ్య ఉద్దేశమన్నారు. పంగులూరు సచివాలయ పరిధిలో ఇప్పటికే 483 మందికి సమస్యలు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. వారిలో ఇప్పటికే 90 శాతం సమస్యలు పరిష్కరించామన్నారు. అనంతరం లబ్ధిదారులకు కుల, అదాయ, సీసీఆర్ కార్డులు, ఫ్యామిలీ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఐ పద్మావతి, ఎంపీడీవో రామాంజినేయులు, జెడ్పీటీసీ సభ్యులు రాయిణి ప్రమీళ, ఎంపీపీ తేళ్ల నాగమ్మ, మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకసుబ్బారావు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు, జనకవరం సర్పంచ్ వీరమ్మ, ఎంపీటీసీ గుర్రం కళ్యాణి, సొసైటీ అధ్యక్షుడు వీరాంజినేయులు, కోఆప్షన్ సభ్యులు ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

☛ అద్దంకి మండలంలోని గాజులపాలెం, సంతమాగులూరు మండలంలోని పాతమాగులూరు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో శాప్‌నెట్ చైర్మన్ పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు.

**ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన..**

కారంచేడు/చినగంజాం/మార్టూరు: ప్రజల చెంతకే జగనన్న సుభిక్ష పాలన అందించేలా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన స్వర్ణ-1 గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని సర్టిఫికెట్లు అందించారు. మొత్తం 1416 వివిధ రకాల సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఎస్ వెంకటరత్నం, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, సర్పంచ్ ఎం మధుసూదనరావు, ఎంపీటీసీ కట్టా బాబు, ఏపీవో మధుసూదనరావు, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కుంకలమర్రు-1 గ్రామ సచివాలయ ప్రాంగణంలో జిల్లా సహకార శాఖాధికారి కేవీ రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో పర్చూరు మాజీ ఏఎంసీ చైర్మన్ జువ్వా శివరామప్రసాద్, ఎంపీడీఓ డీ విజయలక్ష్మి, డీటీ పీ సుశీల, సర్పంచ్ ఈదర సౌందర్య, ఎంపీటీసీ చల్లా రత్నకుమారి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

☛ చినగంజాం మండలంలోని అన్నంబొట్లవారిపాలెం, పోతుకట్ల గ్రామ సచివాలయాల్లో 705 మందికి సర్టిఫికెట్లు తహసీల్దార్ కే సంధశ్రీ అందించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ రాఘవయ్య, సర్పంచ్ నెల్లూరి అనంతమ్మ, సర్పంచ్ క్రీస్తు ఆచారి, కార్యదర్శి కట్టా రాణి, వైఎస్సార్ సీపీ నాయకులు శివపార్వతి, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్ అన్నారు. ద్రోణాదుల గ్రామ 1,2 సచివాలయాల పరిధిలో 571 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే కృష్ణకుమారి, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ సురేష్ బాబు.సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి గడప గడపలోనూ ఆనందం..



బుక్‌లెట్ అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

- నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

చీరాల: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరుస్తోందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 12వ వార్డులోని వీరరాఘవపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఆయన వార్డు సచివాలయం సిబ్బందితో సచివాలయంలో సమావేశం నిర్వహించారు. వార్డులో సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులోని వీరరాఘవపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కుల, మత, వర్గ విభేదం లేకుండా అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో సీఎం జగన్ సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. సీఎం చేస్తున్న కృషిని కూడా ప్రతిపక్షాలు దుష్ప్రచారాలను చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని చూడకుండా ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు చేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నాయని విమర్శించారు. అనంతరం వీరరాఘవపేటలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వార్డు కౌన్సిలర్ మామిడాల రాములు, పార్టీ నాయకులు మామిడాల సుబ్బారావు, చిలుకోటి శ్రీను, పాలేపు మురళి, గుర్రం రాఘవ, తుపాకుల విజయ్, టి.నాగేశ్వరరావు, కొండా సుబ్బారావు, జేసు కోటేశ్వరరావు, కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు, చీమకుర్తి బాలకృష్ణ, కంపా అరుణ్, గోలి జగదీష్, వార్డు ఇన్‌చార్జులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## క్లుప్తంగా

### శాకంబరీ దేవిగా దుర్గామాత



అలంకరణలో అమ్మవారు

కారంచేడు: ఆషాఢ మాసం పురస్కరించుకొని అమ్మవారిని శాకంబరీ దేవిగా ప్రత్యేకంగా అలంకరించారు. మండల కేంద్రం కారంచేడు రెండు చెరువుల మధ్యన కొలువైన వైష్ణవీ దుర్గామాత ఆలయంలో 9వ తేదీన బోనాల పండుగ నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్తలు, అభివృద్ధి కమిటీ నిర్వాహకులు, అర్చకులు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారిని శాకంబరీదేవిగా అలంకరించి భక్తుల సందర్శనకు ఉంచారు. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

### వాహనాన్ని ఢీకొన్న కారు

మేదరమెట్ల: ముందు వెళ్తున్న వాహనాన్ని కారు ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల పైలాన్ బ్రిడ్జి సమీపంలో శుక్రవారం తెల్లవారిజామున చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు.. ఒంగోలు వైపు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు మేదరమెట్ల పైలాన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని దాటే క్రమంలో ముందు వెళ్తున్న వాహనం ఒక్కసారిగా స్లో చేయడంతో అదుపు తప్పిన కారు ఐషర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కారు ముందుభాగం దెబ్బతింది. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు కిమ్స్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

### విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరం



నోట్ పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో క్లబ్ సభ్యులు

యద్దనపూడి: విద్యార్థులు చిన్న వయసు నుంచే లక్ష్యాన్ని అలవరచుకోవాలని రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్షుడు టీ సాంబశివరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఈ ఆంజనేయులు రూ.4 వేల ఖర్చుతో సామగ్రిని సమకూర్చారు. కార్యక్రమంలో సెక్రటరీ కోటేశ్వరరావు, ట్రెజరర్ నాగేశ్వరరావు, హెచ్‌ఎం శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి జగనన్న ధ్యేయం

- గడప గడపలో శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



మహిళతో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

బల్లికురవ: సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అహర్నిశలు పనిచేస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని మల్లాయపాలెం సచివాలయం పరిధిలోని కొత్త మల్లాయపాలెం గ్రామంలో మూడో రోజు శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైతన్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందజేశారు. గత నాలుగేళ్లగా సంక్షేమ పథకాలతో లబ్ధిపొందిన కుటుంబాల వద్దకు వెళ్లి వివరించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో రెండోసారి జగనన్నను సీఎం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, కెరాజుపాలెం సోసైటి అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ జూపల్లి రాఘవరావు, స్థానిక నేతలు కల్లి అంజనీ ప్రసాదరెడ్డి, వేమూటి హనుమంతరావు, బండి గంగా ప్రసాద్, అబ్బారెడ్డి వెంకటేశ్వర్లు, జూపల్లి శ్రీనివాసరావు, కొడూరి వెంకటరావు, టీ నరేష్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

### ఆక్రమణల తొలగింపుపై సమాలోచనలు

పర్చూరు (శుక్రవారం): రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణల తొలగింపుపై నేషనల్ హైవే అధికారులు స్థానిక తహశీల్దార్‌తో శుక్రవారం సమాలోచనలు జరిపారు. పర్చూరు నుంచి చీరాల వెళ్లే రోడ్డు ఆక్రమణలకు గురైంది. దీంతో పాటు గుంటూరు వెళ్లే రోడ్డు కూడా పూర్తిగా ఆక్రమణలకు గురవడంతో రోడ్డు కుచించుకుపోయి గతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆక్రమణలు తొలగించాలని స్థానికులు హైకోర్టుని ఆశ్రయించారు. వెంటనే తొలగించాలని కోర్టు గతంలోనే అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఈక్రమంలో నేషనల్ హైవే అధికారులు శుక్రవారం పర్చూరు వచ్చి రోడ్డు ఆక్రమణలను పరిశీలించారు. ఆక్రమణలను రెండు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించాలని, లేకుంటే క్రేన్ సహాయంతో తొలగించాల్సి వస్తుందని చెప్పినట్లు సమాచారం.

### ఎన్‌సీసీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



విద్యార్థులతో ఎన్‌సీసీ కమాండర్ కల్నల్ సునీల్, స్కూలు యాజమాన్యం

చీరాల రూరల్: విద్యార్థులకు ఎన్‌సీసీతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని 23వ ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ కమాండర్ సునీల్ గౌతమ్ అన్నారు. శుక్రవారం స్థానిక సెయింటాన్స్ స్కూలు ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కమాండర్ కల్నల్ గౌతమ్ సునీల్ చేతులు మీదుగా 40 ఎన్‌సీసీ విద్యార్థులకు ఏ గ్రేడ్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులకు ఉన్నత చదువులతో పాటు ఉద్యోగాల్లో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందని తద్వారా చాలా సులువుగా ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ జీనా జేవియర్, వైస్ ప్రిన్సిపల్ ఆరోగ్య మేరి, కరస్పాండెంట్ ట్రీసా, పీఈటీలు బి. ధనుంజయ, విజయ నిర్మల, ఎన్‌సీసీ ఆఫీసర్ జి. గోపినాథ్, హవల్దార్ రమేష్, సుదేవ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రేషన్ బియ్యం స్వాధీనం

వేటపాలెం: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని పోలీసులు గురువారం అర్ధరాత్రి స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై జీ సురేష్ తెలిపిన వివరాల మేరకు.. చీరాల నుంచి బైపాస్ రోడ్డు మార్గం గుండా ఉప్పుగుండూరు తరలిస్తున్న లారీని రాత్రి గస్తీ తిరుగుతున్న పోలీసులు అడ్డుకున్నారు. కఠారివారిపాలెం వద్ద అడ్డగించి లారీని స్టేషన్‌కి తరలించారు. లారీని పరిశీలించగా 70 బస్తాలు రేషన్ బియ్యం ఉన్నాయి. కేసు నమోదు చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

### ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చీరాల రూరల్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం విజయనగర్ కాలనీలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామ పెద్దలతో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బీ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ. ఎస్సీలలోని ఉప కులాలకు జరుగుతున్న అన్యాయంపై వివక్షను రూపుమాపే లక్ష్యంతో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్‌ను రూపొందించినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించి ఎస్సీలలోని అన్ని ఉపకులాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని ఉద్యమాలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు వంగెవరపు రమేష్, జిల్లా కోకన్వీనర్ వందనం పాల్గొన్నారు.

### వృద్ధుడికి గాయాలు

పర్చూరు (చినగంజాం): సైకిల్‌పై వెళ్తున్న వృద్ధుడిని బస్సు ఢీకొట్టడంతో గాయాలపాలయ్యాడు. ఈఘటన శుక్రవారం పర్చూరులో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. స్థానిక మార్కెట్ యార్డు వద్ద శుక్రవారం పెద్దివారిపాలెం గ్రామానికి చెందిన రావి శ్రీనివాసరావు తన సైకిల్‌పై పర్చూరు నుంచి పెద్దివారి పాలేనికి వెళ్తున్నాడు. ఆ సమయంలో ఇంకొల్లు వైపు నుంచి వచ్చిన ట్రావెల్ బస్సు సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో శ్రీనివాసరావు కింద పడటంతో తలకు తీవ్ర గాయమైంది. గాయాల పాలైన అతనిని చికిత్స నిమిత్తం హుటాహుటిన పర్చూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

### నాయకుడు పోలిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



పోలిరెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న చైతన్య

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని బొడ్డువానిపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు అన్నెం పోలిరెడ్డి (61) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. పోలిరెడ్డి మృత దేహానికి శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అన్నెం అంజిరెడ్డి, సాధినేని మస్తాన్‌రావు, గ్రామ నాయకులు ఉన్నారు.

### పాఠశాల వ్యవస్థలో సమూల మార్పులు



ట్యాబ్‌ని ప్రారంభించి వివరిస్తున్న ఎంఈఓ పురుషోత్తం

వేటపాలెం: ప్రభుత్వం పాఠశాలల వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చిందని ఎంఈఓ-2 ఇస్నూరి పురుషోత్తం అన్నారు. మండల పరిధిలోని కఠారివారిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఐఎఫ్‌పీని ఎంఈవో శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కే సుబ్బారావు, భవనం రాణి, జి సుబ్బారావు, జీ అజయ్‌బాబు, ఎం శీలాదేవి, కే రవీంద్రబాబు, షేక్ నబీరసూల్, జీ శ్రీనివాసులు పాల్గొన్నారు.